

## చురుకుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు

### పరిశీలించిన సిఎం రేవంత్

హైదరాబాద్,నవంబర్22(నమస్తే ఉదయం): సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు చురకుగా సాగుఉతన్నాయి. డిసెంబర్ 9న విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం చురుకుగా సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో పనులు జరుగుతున్న తీరును పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.


# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 119 | పేజీలు: 4 | వెల: 4/- | శనివారం 23, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి






## ఐఏఎంసీ సేవలను అందరి దరికి చేర్చండి

- కామన్వెల్త్ మెడ్-ఆర్బ్ కాన్ఫరెన్స్- 2024 సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్22 (నమస్తే ఉదయం): ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి కొత్త కార్యక్రమాలతో టెక్నాలజీలో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోంది. సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, బయో-టెక్నాలజీ పరిశ్రమలకు పవర్ హబ్‌గా హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం కామన్ వెల్త్ మెడ్-ఆర్బ్ కాన్ఫరెన్స్-2024 సదస్సులో మాట్లాడారు. భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండడం న్యాయవ్యవస్థకు సవాల్‌గా మారింది. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి, వేగంగా, సమర్థవంతంగా కేసుల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే...మధ్యవర్తిత్వం, చర్చల ద్వారా వీలైనంత త్వరగా సమస్యలు, వివాదాలను పరిష్కరించుకోవాలి. అలా చేయడం వల్ల వివాదంలో చిక్కుకున్న ఇరువర్గలకూ ఉపయోగకరంగా ఉంటుంది. అందుకు కృషి చేస్తున్న ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ నిర్వాహకులను అభినందిస్తున్నా. మీడియేషన్, ఆర్బిట్రేషన్‌ను సమన్వయం చేస్తే సమస్యలు, వివాదాలను వీలైనంత వేగంగా పరిష్కరించొచ్చు.

ఐఏఎంసీ(ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్) అనేది తెలంగాణకు మాత్రమే పరిమితం కాదు.... దేశం మొత్తానికి ఈ సెంటర్ ఉపయోగపడుతుంది. దీనిని గ్లోబల్ ఇన్వెస్టర్స్‌కు, సంపన్న పారిశ్రామిక వేత్తలకు మాత్రమే పరిమితం చేయొద్దు.. కామన్ మ్యాన్‌కు, చిన్న సంస్థలకు కూడా దీని సేవలను అందుబాటులోకి తీసుకురావాలి. లండన్, సింగపూర్ తర్వాత ఆర్బిట్రేషన్ మ్యాప్‌లో హైదరాబాద్ నగరం ఉండటం గర్వకారణం. ఆర్బిట్రేషన్ సేవలను పేదలకు అందుబాటులోకి తీసుకురావడంపై మరో సదస్సు నిర్వహించాలని కోరుతున్నా.

## తెలంగాణలో అదానీకి రెడ్ కార్పెట్ వేశారా?

- రేవంత్ రెడ్డి ఇంట్లో 4 గంటల పాటు అదానీ సమావేశం
- కాంగ్రెస్ హైకమాండ్ ను కాదని తెలంగాణలో అదానీకి రెడ్ కార్పేట్ వేశారా?
- అదానీ వ్యాపార విస్తరణ తెలంగాణలో ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ హైకమాండ్ కు తెలియదా?
- రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ ఈ ఒప్పందాలకు మద్దతిస్తున్నాడా?
- 100 కోట్ల అదానీ విరాళం రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? తెలియకుండా తీసుకున్నారా?
- అదానీతో కుదిరిన ఒప్పందాలను ఎందుకు రద్దు చేయటం లేదు?
- కోహినూర్ హెూటల్‌లో అదానీతో మంత్రి పొంగులేటి సమావేశం గురించి కూడా వివరణ ఇవ్వాలి
- అదానీ విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్నది బీజేపీకి సమ్మతమేనా?
- అదానీకి డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు కుట్ర
- తెలంగాణ డిస్కంలు అదానీకి అప్పగించేందుకు ఓల్డ్ సిటీ బిల్లుల వసూళ్ల డ్రామా
- రాహుల్, రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నాస్త్రాలు




హైదరాబాద్,నవంబర్22 (నమస్తే ఉదయం): అదానీ బండారం మళ్లీ అంతర్జాతీయంగా బయటపడింది. ఆఫ్రికా సహా దేశంలో ఆయన వ్యవహారంపై ప్రకంపనలు మొదలయ్యాయి. అదానీ పై కేసు పెట్టాలని, జేపీసీ వేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ ప్రధాని మోడీ పట్టించుకోలేదు. అదానీ కంపెనీలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు రెండుసార్లు బయటపడింది. అమెరికాలో ఓ కోర్టు అదానీ సంస్థ లంచాలు ఇచ్చినట్లు తీర్పు చెప్పింది. గతంలో హిండెన్ బర్గ్ అనే సంస్థ కూడా అవకతవకలు జరిగినట్లు చెప్పింది. అదానీ అంశం కారణంగా భారత దేశ ప్రతిష్ట అంతర్జాతీయంగా మసకబారింది. అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి చాలా మంది మధ్య తరగతి మదుపర్లు నష్టపోయారు.

అదానీ ఎన్నిసార్లు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ప్రయత్నించిన మేము ఆయనను రానివ్వలేదు. అదానీ మమ్మల్ని కలిసి వ్యాపారం చేస్తామని అడిగాడు. కానీ మేము ఆయనకు మర్యాద పూర్వకంగా ఛాయి తాగించి పంపించేశాం. అదానీతో ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించింది. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే ఎర్ర తివాచీలు కాంగ్రెస్ పరిచింది. కాంగ్రెస్ కు మాకు ఉన్న తేడా అదే. అదానీ విషయంలో బడే భాయ్ ఆదేశించగానే... చోటే భాయ్ అదానీకి రెడ్ కార్పేట్ వేసి స్వాగతం పలికాడు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అదానీ సంస్థలతో రూ. 12, 400 కోట్లు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఘనంగా చెప్పుకున్నారు. 5000 కోట్లు గ్రీన్ ఎనర్జీ, 5000 కోట్లు డేటా సెంటర్, సిమెంట్ పరిశ్రమ పెట్టుబడులు ఇలా మొత్తం 12, 400 కోట్ల పెట్టుబడులు చేసుకున్నామని చెప్పారు. తెలంగాణ డిస్కంలు అదానీకి అప్పగించేందుకు ఓల్డ్ సిటీ బిల్లుల వసూళ్ల డ్రామా మొదలుపెట్టారు. అదానీకి డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు కుట్ర చేశారు.

యాదాద్రిలోని రామన్న పేటలో సిమెంట్ పరిశ్రమ వద్దని ప్రజలు వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పట్టించుకోలేదు. ఏ మూసీ శుద్ధి అంటున్నారో అదే మూసీ సిమెంట్ ఫ్యాక్టరీ కారణంగా మురికి మాయం అవుతుందని చెప్పిన పట్టించుకోలేదు. ప్రజాభిప్రాయ సేకరణ చేసినట్లుగా మమ అనిపించి అదానీకి సహకరించే పని చేశారు. పైన బడే భాయ్ ఆదేశించటంతో .కింద చోటా భాయ్ ఆచరించాడు. దీంతో అదానీ గుండె ఉప్పొంగిపోయి స్కిల్ యూనివర్సిటీకి రూ. 100 కోట్ల విరాళం ఇచ్చాడు. ఇవన్నీ వ్యవహారాలు కూడా కుట్ర అని మేము భావిస్తున్నాం.

12,400 కోట్లతో తెలంగాణలో అదానీ సామ్రాజ్యాన్ని తీసుకొచ్చే పని చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఇంట్లో 4 గంటల పాటు అదానీ సమావేశమయ్యారు. అదానీ వ్యాపార విస్తరణ తెలంగాణలో ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ హైకమాండ్ కు తెలియదా? చిన్న కార్పొరేషన్ పదవికి కూడా కాంగ్రెస్ లో హైకమాండ్ పర్మిషన్ కావ్వాలె. మంత్రి వర్గ విస్తరణకు కూడా ఇప్పటి వరకు హైకమాండ్ పర్మిషన్ ఇవ్వలేదు. మిగతా.. 2లో



## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
- అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు

హైదరాబాద్,నవంబర్22 (నమస్తే ఉదయం): ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. మిగతా.. 2లో

## భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాలి

- భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి
- వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి
- లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు
- రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం

హైదరాబాద్,నవంబర్22 (నమస్తే ఉదయం): భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్య క్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్టానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము మిగతా.. 2లో




## డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

- తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,నవంబర్22 (నమస్తే ఉదయం): తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలో 783 గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టిక్కెట్‌లో కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. డిసెంబర్ 15,16 తేదీల్లో పరీక్షల్ని నిర్వహిస్తారు.తెలంగాణ గ్రూప్-2 రాత పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ మేరకు పరీక్షల టైం టేబుల్ టీజీపీఎస్సీ విడుదల చేసింది.తెలంగాణలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి డిసెంబరు 15, 16 తేదీల్లో రాత పరీక్షలు జరుగుతాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 2 హాల్ టికెట్లు డిసెంబరు 9 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయనికమిషన్ పేర్కొంది. తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల టైంటేబుల్, సూచనలతో కూడిన వివరాలను వెబ్‌సైట్‌లో విడుదల చేశారు. ప్రతి పేపరులో 150 ప్రశ్నలుంటాయి. 150 మార్కులకు పరీక్ష జరుగుతుంది.



## ఇన్ఫార్మర్ నెపంతో అన్నదమ్ముల దారుణ హత్య

- ములుగు జిల్లాలో మావోయిస్టుల ఘాతుకం

ములుగు,నవంబర్22 (నమస్తే ఉదయం): ములుగు జిల్లా మరోసారి ఉలిక్కిపడింది. ఇన్ ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు ఇద్దరు అన్నదమ్ములను దారుణ హత్య చేశారు. వాళ్లిద్దరినీ గొడ్డళ్లతో నరికి చంపడంతో పాటు మిగతా.. 2లో

## బోనస్‌ను కాంగ్రెస్ బోగస్ చేసింది

- రైతులకు సాయం చేయడానికి ఎందుకు ఈ ప్రభుత్వానికి ఇబ్బంది?
- పత్తి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి
- రాష్ట్రంలో పత్తి రైతులకు మద్దతు ధర రావడం లేదు
- ఒక రైతుకైనా సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా?
- ఖమ్మం పర్యటనలో భాగంగా ఖమ్మం పత్తి మార్కెట్ సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి.

ఖమ్మం,నవంబర్22 (నమస్తే ఉదయం): రాష్ట్రంలో అతిపెద్ద మార్కెట్లో ఒకటైన ఖమ్మం పత్తి మార్కెట్‌ను సందర్శించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రైతుల పరిస్థితి దారుణంగా మారింది. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. పత్తికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, ఆ బోనస్‌ను బోగస్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. కనీసం మద్దతు ధర వచ్చే పరిస్థితి కూడా లేదు. మార్కెట్ సెక్రటరీ ఇచ్చిన లెక్కల ప్రకారం రూ.6,500 మద్దతు ధర దాటడం లేదు. అకాల వర్షాలతో పంట దెబ్బతిని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, కనీసం మద్దతు ధరకు కూడా పండించలేని పరిస్థితి ఉంది రూ.500 బోనస్ దేవుడు ఎరుగు, కానీ మద్దతు ధరకు వెయ్యి రూపాయలు రైతు నష్టపోతున్నారు. రైతులకు సాయం చేయడానికి ఎందుకు ఈ ప్రభుత్వానికి ఇబ్బంది?



రైతులను ఆదుకోలేదు, వ్యవసాయ కూలీలను ఆదుకోలేదు, ఏ ఒక్క వర్గాన్నీ ఆదుకోలేదు. పత్తి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడింది. పత్తి మద్దతు ధర రూ.7,500 ఉండాల్సి ఉండగా, కేవలం రూ.6,500 మాత్రమే రైతులకు అందిస్తున్నారు. ఇవి మార్కెట్ యార్డ్ సెక్రటరీ ఇచ్చిన లెక్కలే. ఖమ్మం పత్తి మార్కెట్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి. శంకర్ రమాదేవి అనే రైతులు 8 ఎకరాల్లో పత్తి పండిస్తే, కనీసం 5 క్వింటాళ్ల పంట కూడా రాలేదని, వచ్చిన దానికి కూడా మద్దతు ధర ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా పత్తి రైతులకు మద్దతు ధర రావడం లేదు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా మిగతా.. 2లో

## గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు

- ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం
- 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కార్నివాల్
- అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్,నవంబర్22 (నమస్తే ఉదయం): ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని సూచించింది. అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు జరపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నెల 30న మహబూబ్ నగర్‌లో రైతు దినోత్సవం సభ డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంకల్పించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పలు సూచనలు చేశారు. మావేశానికి మంత్రులు ఉత్త మ్ , పొంగులేటి, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా, ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల అమలు, కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గడప గడపకు చెర వేసేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నేడు సాయంత్రం సచివాలయంలో సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ- సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.




## సన్నాలకు 500 బోనస్ విడుదల

### రైతుల ఖాతల్లోకి నేరుగా జమ

హైదరాబాద్,నవంబర్22 (నమస్తే ఉదయం): సన్నాలు పండించిన అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి. శుక్రవారం పలు జిల్లాల రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమయ్యాయి. ఇందుకు సంబంధించిన మెస్సేజ్‌లు రైతుల మొబైల్ ఫోన్లకు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించడంతో సన్న రకాల ధాన్యం మార్కెట్లోకి పోటెత్తుతోంది. ఈ వానాకాలం సీజన్‌లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. గతానికి భిన్నంగా దొడ్డు రకాల సాగు తగ్గి, సన్నాల సాగు పెరిగింది. సన్నాలకు సర్కార్ రూ.500 బోనస్ ప్రకటించడంతో వీటి సాగు గతంతో పోలిస్తే మిగతా.. 2లో

# వెనుకబడిన కులాలు సమస్యలను పరిష్కరించాలి: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(నమస్తే ఉదయం):**
తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అధ్యక్షతన శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులపై బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గంలోని బోయ వాల్మీకి ,తెలుగు ముదిరాజ్, వడ్డెర, రజక, కుమ్మరి, ఉప్పరి ఇతర సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు బీసి కమీషన్ దృష్టికి తీసుకెళ్లారు.

**గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ.....**
గద్వాల ప్రాంతంలో బీసీలు వెనుకబడి కులాలను ప్రభుత్వము ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

గద్వాల ప్రాంతంలో బోయ వాల్మీకి సామాజిక వర్గం కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీలుగా గుర్తిం చారని, తెలంగాణలో కూడా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. గతంలో అసెంబ్లీ సమావేశంలో కూడా వాల్మీకి జాబితాలను ఎస్టీ జాబితా చేరాలని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని కోరారు. అదే విధంగా ముదిరాజ్ కులస్థులు బిసి డి నుంచి బిసి ఏ లోకి మార్చాలని కోరారు. వడ్డే,రజక కుమ్మరి ఉప్పరి కుల కూడా కుల గణము ను చేసి కుల వృత్తుల పైన ఆధారపడి జీవిస్తున్న వారికి కూడా ప్రభుత్వం తరఫున ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సాహం కల్పించాలి.

ప్రభుత్వం నిర్వహించిన కుల గణన క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఏ కులానికి సంబంధించిన వారి పూర్తి వివరాలను సేకరించి అన్ని కులాలను అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దం కృష్ణారెడ్డి, మురళి, వంట భాస్కర్,దౌలన్న లక్ష్మన్న, నారాయణ ,గద్వాల తిమ్మప్ప, నాగశంకర్ , ఆంజనేయులు గువ్వల గోపాల్, పాండు,హరి, కొత్త గణేష్, నాయకులు వివిధ కులాలు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


బీసీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ నిరంజన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

# హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: బొక్క బాల్ రెడ్డి

**రాజేంద్రనగర్, నవంబర్ 22(నమస్తే ఉదయం):**
కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీనత వల్ల హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని తెలంగాణ బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...

రాష్ట్రం లో హిందూ మందిరాల లో ఉన్న విగ్రహాల ధ్వంసం పట్ల తెలంగాణ బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సికింద్రాబాద్ మొదలుకొని తాజాగా భూపాలపల్లి జిల్లా లో హనుమంతుని విగ్రహ ధ్వంసం వరకు జరిగిన దాడుల్లో ఇప్పటివరకు ఒక్క నిందితుడి పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించ కుండా ఉండడమే ఇటివంటి ఘటనలు జరగడానికి కారణం అని అన్నారు. తమ పార్టీ ఎంపీలు ఎక్కడికి వెళ్తున్నారో తెలుసుకుని,సంబంధం లేకపోయినా పక్క జిల్లాల్లో కాపలా కాసి అడ్డుకుని అరెస్ట్ చేస్తున్న పోలీస్ లు,అసలు హిందూ మందిరాల మీద ఇటువంటి దాడులు ఎందుకు జరుగుతున్నాయి, ఎవరు చేస్తున్నారు,ఏ కారణం కోసం చేస్తున్నారు అనేది తేల్చి తమ చితశుద్ధి నిరూపించుకోవాలి అన్నారు. ప్రజా సమస్యల కోసం తాము రోడ్డు పైకి వస్తే శాంతి భద్రత పేరు చెప్తున్న పోలీస్ లు,హిందూ మందిరాల పై దాడులు శాంతి భద్రతలకి విఘాతం కాదా అని ప్రశ్నించారు. అమ్మవారి గుడి దగ్గర నుండి హనుమంతుని గుడి వరకు ధ్వంసం అవుతుంటే తెలంగాణ హిందువుల మనోభావాలు దెబ్బతింటుంటే, రేవంత్ రెడ్డి సర్కార్ చోద్యం చూస్తోంది అన్నారు. ధ్వంసం చేస్తున్న వారిని శిక్షించకుండా, వారి మానసిక పరిస్థితి సరిగా లేదని చేతులు దులుపుకోవడం సరికాదు అన్నారు

హిందువుల ఓర్పుకి కూడా ఒక హద్దు ఉంటుంది అని,తమ సంస్కృతి,తాము నమ్మిన దైవ విగ్రహాలు ధ్వంసం అవుతుంటే ఇక చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని అన్నారు. హోమ్ శాఖ స్వయంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఉన్నతస్థాయి సమీక్ష చేసి,వరుసగా జరిగుతున్న ఈ దాడులని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు



# తెలంగాణలో అదానీకి రెడ్ కార్పేట్ వేశారా?

(మొదటి పేజీ తరువాయి)

అలాంటిది అదానీతో ఒప్పందాలకు కాంగ్రెస్ హైకమాండ్ పర్మిషన్ లేదని భావించాలా? రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ ఈ ఒప్పందాలకు మద్దతిస్తున్నాడా? చెప్పాలి.

పారిశ్రామిక వేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని మహారాష్ట్ర ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ చెప్పారు. నీకిది నాకది అని ఏదో పెద్దదే ఆశించి ఇస్తారని అన్నారు. మరీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది. రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? లేకుంటే తెలియకుండా విరాళం తీసుకున్నారా? కాంగ్రెస్ జాతీయ పార్టీ. దానికి దేశ వ్యాప్తంగా ఒకే విధానం ఉండాలి కదా? కానీ ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు.. గల్లీలో మాత్రం అదానీ మంచోడు.

కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి.. ఢిల్లీలో ఒక నీతా?

బీజేపీది డబుల్ ఇంజన్ అంటూ కాంగ్రెస్ విమర్శలు చేస్తుంది. మరీ వాళ్లది డబుల్ స్టాండర్డా అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వాళ్లు గుడ్ అదానీ, బ్యాడ్ అదానీ అనే విధానం పాటిస్తున్నారు. వాళ్ల పార్టీకి చందాలు ఇచ్చి, ఆర్థికంగా సాయం చేస్తే గుడ్ అదానీ అంటారు. అది వేరే పార్టీలతో కలిసి ఉండి వ్యాపారాలు చేస్తే బ్యాడ్ అదానీ అంటారు. తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా?

తెలంగాణ కన్నా తక్కువ తలసరి ఆదాయం ఉన్న కెన్యా ప్రభుత్వం ఆత్మగౌరవంతో వ్యవహరించింది. అదానీ మీద అమెరికాలో కోర్టు తీర్పు ఇవ్వగానే అదానీ తో మొత్తం వ్యాపార సంబంధాలను రద్దు చేసుకుంటున్నట్లు కెన్యా అధ్యక్షుడు ప్రకటించారు. కెన్యా రవాణా శాఖ, ఇంధన శాఖ, విద్యుత్, ఎయిర్ పోర్ట్ నిర్వహణ ఒప్పందాలను కూడా రద్దు చేసుకుంది. రాహుల్ గాంధీ మాత్రం అదానీ దుర్మార్గుడు అంటుంటారు. మరీ కెన్యా ప్రభుత్వం ఒప్పందాలు రద్దు చేసుకుంటే మీరు ఎందుకు అదానీతో కుదిరిన ఒప్పందాలను రద్దు చేయటం లేదు?

అదానీ నుంచి ఎంత ఆశించి మీరు రూ. 12, 400 కోట్ల వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారు రాహుల్ గాంధీ గారు వెంటనేమీ ముఖ్యమంత్రి కి ఫోన్ చేసి అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలని ఆదేశించాలి. ప్రధానితో అదానీ దోస్తీని విమర్శించే రాహుల్ గాంధీ.. రేవంత్ రెడ్డి అదానీతో దోస్తీ చేస్తే ఎందుకు ఊరుకుంటున్నారు? అదానీతో దేశానికి నష్టమని రాహుల్ గాంధీ ఉవాచ. మరి దేశానికి నష్టమైతే తెలంగాణకు ఏ విధంగా మేలో చెప్పాలి. కాంగ్రెస్ హైకమాండ్ ను కాదని తెలంగాణలో అదానీకి రెడ్ కార్పేట్ వేశారా?

అలాగైతే కాంగ్రెస్ పరంగా అది చాలా నష్టం చేసే పనే. వెంటనే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కూడా అదానీతో ఒప్పందాలను పునసమీక్షించాలని కోరారు. స్కిల్ యూనివర్సిటీకి విరాళం సరియైనదేనని రాహుల్ గాంధీ భావిస్తున్నారా? అదానీతో ప్రధాని వ్యాపారం చేస్తున్నాడని ఆయన అవినీతి పరుడని చెబుతున్న రాహుల్ గాంధీ,, అదే అదానీతో రేవంత్ రెడ్డి వ్యాపారం చేస్తే ఆయన నీతిపరుడు ఎలా అవుతాడు? ఇదంతా రాహుల్ గాంధీకి తెలిసే జరుగుతుందని భావిస్తున్నాం. లేదంటే రేవంత్ రెడ్డి పై వెంటనే చర్యలు తీసుకోని ఒప్పందాలను రద్దు చేసుకోవాలి.

రాహుల్ గాంధీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే నీకది మాకిది అని అదానీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేసుకోవాలి. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన వంద కోట్లు కూడా తిరిగి ఇచ్చేయాలి. అదానీ అవినీతి పరుడని రాహుల్ గాంధీ అంటుంటే, అలాంటి వ్యక్తి తో మీరు వ్యాపారం ఎలా చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నా. ఇది తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టటం కాదా రేవంత్ రెడ్డి చెప్పాలి.

మహారాష్ట్రలో ఎన్సీపీ చీలికలో అదానీ హస్తం ఉందని అంటారు. ఆయన రాజకీయాల్లో కూడా జోక్యం చేసుకుంటున్నారని వింటున్నాం. కోహినూర్ హోటల్ లో అదానీతో మంత్రి పొంగులేటి సమావేశం గురించి కూడా వివరణ ఇవ్వాలి. బీజేపీ వాషింగ్ మెషీన్‌లో పునీతుల య్యేందుకు అదానీతో సమావేశమ య్యారా? అదానీతో అన్ని ఒప్పందాలు రద్దు చేసుకోవాలి. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన వంద కోట్లు వెనక్కి ఇచ్చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వెళ్లి అదానీని గజదొంగ అంటాడు. హైదరాబాద్ కు రాగానే గజమాల వేసి స్వాగతం పలుకుతాడు. ప్రధాని, అదానీ అని రేవంత్ రెడ్డి అంటుంటాడు. మరి ఇది రేవంత్ రెడ్డి డబుల్ స్టాండర్సా. కేసీఆర్ పదేళ్లు సృష్టించిన తెలంగాణ సంపదను క్రోనీ క్యాపిటలిస్ట్ లు దోచుకునేలా చేస్తారా? అదానీపై కేసులు పెట్టాలా వద్దా? అరెస్ట్ చేయాలా వద్దా? రేవంత్ రెడ్డి చెప్పాలి. ఏ కారణం చేత అదానీతో దోస్తీ కట్టారో కూడా ప్రజలకు చెప్పాలి. దేశ ప్రతిష్ట మంటగలిసి పోతే బీజేపీ ఎందుకు స్పందించటం లేదు?

బీఆర్ఎస్ పరంగా మేము అదానీతో ఒప్పందాలు రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. కానీ మీ విధానం ఏంటో చెప్పండి. జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో మీ విధానం ఏంటి? అదానీ విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్నది బీజేపీకి సమ్మతమేనా? అదానీ విషయంలో కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీల విధానం ఒకటే అన్నట్లుగా కనిపిస్తోంది. రామన్నపేటలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రజాభిప్రాయ సేకరణను అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు అందరూ వ్యతిరేకించారు. కానీ కాంగ్రెస్, బీజేపీ మాత్రనే నోరు విప్పలేదు. అందుకే తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేసేది బీఆర్ఎస్ మాత్రమే

అదానీ వ్యవహారంతో వీరి బంధం ఏ విధంగా గాఢంగా ఉందో తెలంగాణ ప్రజలు కూడా ఆలోచించాలి. అదానీ వ్యవహారంపై ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేస్తున్నాం. మేము లేవనెత్తిన అంశాలపై ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించాలని నేను మీడియాను విజ్ఞప్తి చేస్తున్నా. కెన్యా ప్రభుత్వం అన్ని ఒప్పందాలు రద్దు చేసుకున్నప్పుడు తెలంగాణ ప్రభుత్వం మొత్తం ఒప్పందాలు రద్దు చేసుకోవాలని రాహుల్ గాంధీ ఎందుకు అడగటం లేదు? బాంబుల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అదానీతో కాళ్ల బేరం చేసుకున్నాడో లేదా చెప్పాలి. అది నిజం కాకపోతే నా ఆరోపణలు తప్పని రుజువు చేయాలి. పొంగులేటి ఇంటి పై ఈడీ రెయిడ్స్ జరిగి ఆరు వారాలు అవుతున్నప్పటికీ, ఇప్పటి వరకు బీజేపీ నుంచి ఈడీ నుంచి ఒక్క మాట రాలేదు. ఎమ్మెల్యే ఫిరాయింపు విషయంలో రీజనబుల్ పిరయడ్ లోపు నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు చెప్పింది. ముఖ్యమంత్రి ఏడ పోయిన సరే సొల్లు పురాణం మాట్లాడుతూ మొరుగుతున్నాడు. ఆయన ఎంత మొరిగినా సరే మేము మాత్రం సబ్జెక్టే మాట్లాడతాం. మా ప్రశ్నలకు ముందు సమాధానం చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నా. రేవంత్ రెడ్డికి దమ్ముంటే లగచర్లకు పోయి రైతులకు సమాధానం చెప్పాలి.

# బోనస్‌ను కాంగ్రెస్ బోగస్ చేసింది

మొదటి పేజీ తరువాయి..

ఉన్నప్పుడు, 2021లో రూ.11,000కు పత్తి కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు సగానికి సగం పత్తి ధర పడిపోయింది? ఇది దళారుల దోపిడీ వల్లే. రూ.7,520 మద్దతు ధరను పత్తి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం. రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు.

మిర్చి రైతులను కూడా ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. గత సంవత్సరం రూ.23,000 మద్దతు ధర వస్తే, ఈసారి రూ.13,000 కూడా రావడం లేదు. మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచడం మంచిది కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం. రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు. రూ.15,000 రైతు భరోసాను ఇవ్వమని మోసం చేశారు. రూ.15,000 కౌలు రైతులకు ఇస్తామని మోసం చేశారు. రూ.12,000 రైతు కూలీలకు ఇస్తామని మోసం చేశారు. రూ.500 బోనస్ ఇస్తామని కూడా మోసం చేశారు.

జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఒకరిపై ఒకరు పైచేయి కోసం పాకులాడడమే తప్ప, ప్రజా సమస్యల కోసం పనిచేయడం లేదు. 4 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరగం వడ్లు ఖమ్మం జిల్లాలో పండితే, ఇప్పటివరకు 19 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. ఒక రైతుకైనా సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా అని అడుగుతున్నాను. సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాలైంది.

సీసీఐ కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం పెట్టామని చెబుతున్నా, వాస్తవానికి సీసీఐ కేంద్రాలు కనబడడం లేదు. పత్తి సీసీఐ కేంద్రాల్లో 7,000 మెట్రిక్ టన్నులు కొంటే, మార్కెట్లో 15,000 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు జరిగింది. ముఖ్యమంత్రి పత్తి కొనుగోలుపై సమీక్ష చేయడం లేదు. ముఖ్యమంత్రి గారు మద్యం అమ్మకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు, కానీ పత్తి వరి కొనుగోళ్లపై సమీక్ష చేయడం లేదు. మద్దతు ధరకు ధాన్యం కొనకపోతే, ఎవరికి మెమోలు జారీ చేయడం లేదు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారేమో? ఈరోజు పత్తి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పత్తిని రూ.7,500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# ఇన్ఫార్మర్ నెపంతో అన్నదమ్ముల దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

సీపీఐ మావోయిస్టు పార్టీ వెంకటాపురం- వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరున లేఖ కూడా రిలీజ్ చేశారు. ములుగు జిల్లాలో మావోయిస్టులు రెచ్చిపోయారు. ఇన్‌ఫార్మర్‌ల పేరుతో అన్నదమ్ములను నరికి చంపారు. అన్నదమ్ములు ఇద్దరినీ దారుణంగా హతమార్చడంతో ములుగు జిల్లాలో ఒక్కసారిగా భీకర వాతావరణం నెలకొంది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు కాలనీలో ఉంటున్న ఉయిక రమేశ్ పేరూరు పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తుండేవాడు. అతని తమ్ముడు ఉయిక అర్జున్ స్థానికంగా పశువులను మేపుకుంటూ ఉండేవాడు. కాగా ఉయిక అర్జున్ కొద్దిరోజులుగా ఇన్ ఫార్మర్ గా మారి పోలీసులకు సమాచారం చేర వేస్తున్నట్లు మావోయిస్టులు అనుమానించారు. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కొంతమంది మావోయిస్టులు గ్రామంలోకి చొరబడి ఉయిక రమేష్ తో పాటు ఉయిక అర్జున్ ను వేట గొడ్డళ్లతో దారుణంగా హత్య చేశారు. దీంతో ములుగు జిల్లాలో కలకలం చెల రేగింది. విషయం తెలుసుకున్న పోలీసు వర్గాల్లో కూడా అలజడి మొదలైంది. అన్నదమ్ములను హత్య చేసిన అనంతరం భారత కమ్యూనిస్ట్ మావోయిస్ట్ పార్టీ వెంకటాపురం వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరున లేఖ కూడా రిలీజ్ చేశారు. దాని సారాంశం ప్రకారం..ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఉయికె అర్జున్ గ్రామంలో ఉంటూ పోలీస్ ఇన్ ఫార్మర్‌గా మారాడు. అతను వాజేడు మండలంలో ఉంటున్నాడు. అతను షికారు పేరుతో చేపల వేటతో పాటు పశువులను మేపే పేరుతో అడవికి వెళ్లి అంతా తిరిగేవాడు. అక్కడ మావోయిస్టుల దళం మకాంలు, కదలికలు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తున్నట్టు మావోయిస్టు పార్టీ నేతలకు అనుమానం కలిగింది. దీంతో పద్ధతి మార్చుకోవాల్సిందిగా చెప్పినా వినడం లేదని పేర్కొంటూ.. అదే కారణంతో ఉయికె అర్జున్ ను ఖతం చేస్తున్నాం అంటూ లేఖలో పేర్కొన్నారు. ఉయికె అర్జున్ ను హతమార్చేందుకు మావోయిస్టులు అతడిని తీసుకెళ్లగా.. అడ్డుకునేందుకు వెళ్లిన అన్న రమేష్ ను కూడా మావోలు గొడ్డలి వేటుతో హత మార్చారని స్థానికులు చెబుతున్నారు. కాగా ఇద్దరు అన్నదమ్ముల హత్యతో ములుగు జిల్లా మరోసారి ఉలిక్కిపడగా.. పోలీసులు అలర్ట్ అయ్యారు. గ్రామంలో పోలీసులు మోహరించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. స్థానికులు ఎవరూ భయాందోళనకు గురి కావొద్దని సూచిస్తున్నారు. కాగా జిల్లాలో కొద్దిరోజులుగా మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందగా.. ఇప్పటికే నిఘా పెంచారు. అయినా గురువారం అర్ధ రాత్రి అన్న దమ్ముల హత్య జరగడంతో రాష్ట్రంలో మావోయిస్టులు మరోసారి ఉనికి చాటుకున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కాగా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఈ ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచిస్తున్నారు.

# అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్‌కు ఏలాంటి నిర్దుష్ట సమయం అంటూ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. తగిన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీజే ధర్మాసనం సూచించింది.

## భారతీయ సంస్కృతి, ఆచారాలను
# నిరంతరం పటిష్ఠం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవ హారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్న త్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యా బాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచ వ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి,



సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుగు ప్రయాణం అయ్యారు. నేటితో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగిింది.

# సన్నాలకు 500 బోనస్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఏకంగా 61శాతం పెరిగింది. పోయినేడు వానా కాలంలో వరి సాగు విస్తీర్ణంలో సన్నాల వాటా 25.05 లక్షల ఎకరాలు (38 ?) ఉంటే.. ఈ సారి అది 40.44 లక్షల ఎకరాలకు పెరిగింది. గత ఏడాది వానాకాలంలో 40.89 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లు సాగైతే, ఈసారి అది 26.33 లక్షల ఎకరాలకు తగ్గింది. సాగు గణనీయంగా పెరగడంతో దిగుబడిలోనూ సన్న ధాన్యం రికార్డులు సృష్టిస్తోంది. ఈ యేడు సన్న వడ్ల దిగుబడి దాదాపు 93.33 లక్షల టన్నులు ఉంటుందని సర్కారు అంచనా వేసింది. దీంతో రాష్ట్రంలో ఇప్పుడు ఏ మిల్లు చూసినా, ఏ కొనుగోలు సెంటర్ చూసినా సన్న వడ్ల రాసులే కనిపిస్తున్నాయి. సన్నవడ్ల కొనుగోలు కోసం ప్రభుత్వం 7,500 సెంటర్లు ఏర్పాటు చేసింది సర్కార్. కనీస మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ ఇస్తోంది ప్రభుత్వం. ఖాతాల్లో ధాన్యం సొమ్ముతో పాటు బోనస్ కూడా జమ అవుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇవాళ పలువురు రైతులకు సన్నాల బోనస్ మెస్సేజ్ లు వచ్చాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల కు చెందిన ఓ రైతు 46 క్వింటాళ్ల 800 గ్రాముల ధాన్యం విక్రయించగా.. 23,400 రూపాయల బోనస్ మొత్తం తెలంగాణ గ్రామీణ బ్యాంకులోని ఆయన ఖాతాలో జమైనట్లు మెస్సేజ్ వచ్చింది.




జూనియర్ కళాశాల సందర్శించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



కళాశాలలో రిజిస్టర్ పరిశీలిస్తున్న కలెక్టర్

## విద్యార్థులకు మెనూ ప్రకారం
# నాణ్యమైన భోజనం పెట్టాలి
### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**కొత్తకోట, నవంబర్ 22(నమస్తే ఉదయం):** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలోని జూనియర్ కళాశాల వసతి గృహాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేది పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టర్ ను ఈ సందర్భంగా పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు అవి ఎన్ని వచ్చాయి, వాటి నాణ్యత ఎలా ఉంది అనేది విద్యార్థుల కమిటీ ద్వారా పరిశీలన జరిపి రిజిస్టరులో వారి సంతకం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, తాసిల్దారు వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో
## 500 బోనస్ రైతుల సంబరాలు

**కొత్తకోట, నవంబర్ 22(నమస్తే ఉదయం):** కొత్తకోట మండలం రామనంతపురం గ్రామంలోని రైతులు ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులు పండించిన వరి ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ను రైతుల బ్యాంకు ఖాతాలో జమ కావడంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.కరుణాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో రైతులు బాణాసంచా



సంబరాలు జరుపుకుంటున్న రైతులు

కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రైతు ఖాతాలో 500 రూపాయల బోనస్ ను వేయడం జరిగిందని ఈ సందర్భంగా రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## జర్నలిస్టుపై జరిగిన బెదిరింపులను
# తీవ్రంగా ఖండిస్తున్నాం
### నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు
### నిజాన్ని నిర్భయంగా చూపించేదే మీడియా

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(నమస్తే ఉదయం):** జిల్లాలో జరుగుతున్న ఇసుక మాఫియాపై గురువారం ఒక ప్రధాన పత్రికల్లో ఇసుకాసురుల నయా దందా" అనే శీర్షికతో వార్త రాసినందుకు గాను గద్వాల ఆ పత్రిక జర్నలిస్టు పై దౌర్జన్యంగా బెదిరింపులకు గురి చేసిన ఇసుక మాఫియా వ్యాపారి చేసిన అనుచిత వ్యాఖ్యలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను సమాజానికి తెలియజేయడానికి జర్నలిస్టులు పనిచేస్తున్నారని అలాంటి మీడియా సోదరులపై అక్రమంగా ఇసుక వ్యాపారం చేస్తున్న ఇసుక మాఫియా వ్యాపారి ఫోన్లో బెదిరింపులకు గురిచేసి ,దౌర్జన్యాలకు పాల్పడటం ప్రజాస్వామ్య బద్ధంగా మంచి పద్ధతి కాదన్నారు. దీనిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రధాన పత్రిక జర్నలిస్టు పై ఫోన్లో దౌర్జన్యంగా బెదిరింపులకు పాల్పడిన ఇసుక వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




ఓవరాల్ ఛాంపియన్స్‌గా నిలిచిన రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

# వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రీడా పోటీలలో ఓవరాల్ చాంపియన్స్‌గా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు

**రాజేంద్రనగర్, నవంబరు22 (నమస్తే ఉదయం):** ప్రపంచంలో అధిక జనాభ కలిగి ఉన్న భారతదేశం క్రీడల్లో వెనుకబడి ఉండటం శోచనీయం అని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రీడా పోటీలు గురువారం సాయం త్రం ముగిశాయి. బహుమతి ప్రదానోత్సవం కార్యమంలో ఆయన వర్సిటీ ఉన్నతాధికారులతో కలసి పాల్గొన్నారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, అన్ని విద్యా విధానాలు క్రీడల పాధాన్యతనను నొక్కి చెబుతున్నప్పటికి దానికి తగిన ఆచరణ ఉండటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా స్పోర్ట్ యూనివర్శిటీని ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం సంతోషకరమన్నారు. రానున్న సంవత్సరాలలో విశ్వవిద్యాలయం బడ్జెట్‌లో క్రీడలకు అధిక కేటాయింపులు చేపట్టేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడల వల్ల విద్యారులలో ఐక్యత, పాజిటివ్ థింకింగ్, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు.

**ఓవరాల్ చాంపియన్స్‌గా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వద్యాలయంలో ఐదు రోజుల పాటు జరిగిన వర్శిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు శుక్రవారం ముగిసాయి. క్రీడల పోటీలలో ఓవరాల్ చాంపియన్స్‌గా బాల బాలికల విభాగంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల నిలిచింది. అథ్లెటిక్స్‌లో వ్యక్తిగత విభాగంలో బాలురు, బాలికల విభాగంలో అశ్వారావుపేట్ కు చెందిన కె.అనిల్ కుమార్, ఎం. రచన లు చాంపియన్స్‌గా నిలిచారు. ఈ పోటీలలో 11 కళాశాలలకు చెం దిన 415 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి, యూనివర్శిటీ అబ్దర్వర్ హెడ్ పిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జె.సురేశ్, కార్యక్రమంలో డీన్‌ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ ఎ.విజయ లక్ష్మి, డాక్టర్ ప్రశాంత్‌తో పాటు అద్యాపకులు




విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

## రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డిని
# ప్రభుత్వ జీ.ఓ 60 ను అమలు చేయాలి
### ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్

**హైదరాబాద్, నవంబర్ 22(నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రగతి భవన్ లో శుక్రవారం జరిగిన ప్రజావాణి లో జలమండలిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. శుక్రవారం సోమాజిగూడ లోని రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి ని కలసి వినతి పత్రం అందజేశారు .వాటర్ బోర్డు

రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ,ఔట్ సోర్సింగ్ , కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 11/07/ 2021 రోజు జీవో నంబర్ 60 ను విడుదల చేయడం జరిగింది.జీ.ఓ ప్రకారం వాటర్ సప్లై( పంప్ ఆపరేటర్స్) , సూపర్ వేజర్స్ లకు ?.19500/- లు, కంప్యూటర్ ఆఫరేటర్స్ లకు ?.22,750/- లు కనీస వేతనాలు అమలు చేయాలి. ఇప్పటివరకు కార్మికులకు ఇస్తున్నటువంటి కనీస వేతనాలు తక్కువగా ఇస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు పర్చాలి.

గ్రేటర్ హైదరాబాద్ లో జీవించాలంటే కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురై అప్పుల పాలు అవుతున్నారు అని వివరించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర లోని గత ప్రభుత్వం జీ.ఓ 60ను విడుదల చేయడం మాత్రమే జరిగింది. కార్మికులకు అమలు పరచకుండా కార్మికులను మోసం చేయడం జరిగింది.

రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి కార్మికులు తీసుకురావడం జరిగింది. ఈ యొక్క ప్రజాపాలనలో కార్మికులకు జీ.ఓ.నెంబర్ 60 ను అమలు చేసి అదే విదంగా 2021సం,, విడుదలైనప్పటి నుండి కార్మికులకు ఏరియర్స్ కూడా ఇవ్వాలని కోరడం జరిగింది. ప్రణాళిక సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ... జలమండలిలో ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాసరెడ్డి, రాజు, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు.



ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఏఐపియుసి నాయకులు జైపాల్ రెడ్డి

# గౌతమ్ నగర్ డివిజన్‌లో మంచినీటి సమస్య పరిష్కరించండి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, నవంబర్ 22(నమస్తే ఉదయం):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్టాప్ కాలనీ, రామాంజనేయ నగర్,అయ్యన్ నగర్,జే.ఎల్.ఎస్ నగర్, న్యూ వేంకటేశ్వర నగర్ లలో మంచినీటి సమస్య పరిష్కరించాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి జలమండలి డివిజన్ -7 జిఎం వినోద్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం స్థానిక ప్రజలతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

జలమండలి సర్కిల్ -7 జనరల్ మేనేజర్ వినోద్ ని కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మాట్లాడుతూ...గతంలో మంచినీరు సరఫరా రోజు విడిచి రోజు రెండు గంటల పాటు ఉండేదని, ఇప్పుడు 7 రోజులకోసారి అది కూడా కేవలం అరగంట మాత్రమే సరఫరా ఉందని, ప్రజలు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసిన సమస్యను పరిష్కరించాలని కోరగా.... ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రజలను వెంట తీసుకొని నేరుగా మారేడుపల్లి లోని వాటర్ వర్క్స్ జీ.యం వినోద్ ని కలవడం జరిగింది. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... మారెడ్ పల్లి రిజర్వాయర్ ద్వారా,మహీంద్రహిల్స్ ట్యాంక్ నుండి మంచినీరు సరఫరా ఏడు రోజులకోసారి, అరగంట సేపు వదిలితే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పరిస్థితి చలి కాలంలోనే ఈ విధంగా ఉంటే రానున్న వేసవి కాలంలో తీవ్రంగా మారుతుందని, గతంలో ఈ సమస్య పై వాటర్ వర్క్స్ యం.డి.అశోక్ రెడ్డిని కూడ కలవడం జరిగిందని, నిధుల కొరతతో రిజర్వాయర్ నుండి ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేయలేక పోతున్నానమని యం.డి. చెప్పారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికే వరకు రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని జీ.యం.ను కోరారు. సానుకూలంగా స్పందించినా యం.డి. ఒక వారం రోజులలోపు సాంకేతిక పరమైన లోటుపాట్లను సరిద్ధిది మునుపటి లాగానే సరఫరా చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునితా రాము యాదవ్, వాటర్ వర్క్స్ డి. జి.యం. విద్యా సాగర్ మరియు బి.ఆర్.ఎస్. నాయకులు, నాయకురాళ్ళు భారీగా పాల్గొన్నారు




జలమండలి జిఎం వినోద్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్/శంషాబాద్,నవంబర్ 22(నమస్తే ఉదయం):** వ్యవసాయం విశ్వవిద్యాలయం లో గల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గ్రీన్ వాక్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ప్రాంతాలైన ప్రెస్టేజ్ శనివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రీన్ వాక్, గాంధీనగర్, మానస హిల్స్, పరిసర ప్రాంతాలు సహారా హెూమ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడానికి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఓల్డ్ జలాల్ లు బాబా నగర్, న్యూ జలాల్ బాబా నగర్, 24, 9 9 మహబూదాబాద్, హ్యాపీ హెూమ్స్ ఫర్ ట్యూనర్, సహారా హెూమ్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### కాటేదాన్ విద్యుత్ సెక్షన్‌లో...

కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని గ్రీన్విచ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల లక్ష్మిగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు లక్ష్మిగూడ గ్రామం, ఆర్ జి కె, వాంబే కాలనీ, బృందావన్ కాలనీ, గణేష్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని కాటేదాని విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



### శంషాబాద్ లో...

శంషాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ నిమిత్తం శనివారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని కోత్వాల్ గూడ , ఆర్కే గార్డెన్, ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డు, చెన్నమ్మ హెూటల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

### షాపూర్‌లో...

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని పాల్మాకుల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరమత్ల నిమిత్తం శనివారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని పాల్మాకుల, ఈ నామ్ చేరి, పాల్మాకుల క్వార్టర్స్, మదనపల్లి పాత తాండ, పెద్ద తూప్ర తాండ, కేకే బస్తి విలేజెస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగ ధరలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### హిమాయత్‌సాగర్ గ్రామంలో..

10:00 గంటల నుండి. నుండి 13:00 గంటల వరకు. 33/11 %ఖ౦% ఎఫ్‌పిఎ సబ్-స్టేషన్ ప్రభావిత ప్రాంతాల నుండి వెలువడే 11 కెవి దర్గా ఫీడర్‌లో విద్యుత్తు ఆపివేయబడుతుంది: హిమాయత్‌సాగర్ గ్రామం, గెస్ట్ హౌస్, పొంగులేటి రిడ్ఇన్‌సిడ్ రోడ్ నిర్వహణ పనులు చెట్ల నరికివేత , 14:00 గంటల నుండి 17:00 గంటల వరకు 33/11 విద్యుత్ సబ్-స్టేషన్ కోసం షెడ్యూలు చేయబడిన అన్ని 11 %ఖ౦% ఫీడర్‌లలో మొత్తం షట్‌డౌన్ ఉంటుంది.

ప్రభావిత ప్రాంతాలు: మొత్తం TSPA, IAS అన్వర్ నివాసం, RK ఫార్మ్ హౌస్, టోల్ ప్లాజా, హిమాయత్‌సాగర్ గ్రామం, గెస్ట్ హౌస్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి నివాసం, గృహం, గృహం, గృహం వ్యవసాయ క్షేత్రం, ఆనంద నిలయం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బి. అమర్ సింగ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.



# మరో డిఫరెంట్ కథతో విశ్వక్‌సేన్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ కెరీర్ బిగినింగ్ నుంచి కాస్త విభిన్నమైన కథలే ఎంచుకుంటున్నాడు. జయాపజయాలతో పని లేకుండా తనవంతుగా ఏదో ఒక కొత్త ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. జనాల నోటిలో తన సినిమా ఉండేలా ప్రమోషన్స్ కూడా ప్లాన్ చేసుకుంటాడు. ఇటీవల ఆయన నుంచి వచ్చిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నిరుత్సాహ పరిచింది. ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలనే తపనతో చేసిన చిత్రం 'మెకానిక్ రాకీ'. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం కూడా కొంత డిఫరెంట్‌గా ఉందని టాక్. రాకీ అంతంత మాత్రంగా చదివే ఓ కుర్రాడు. తండ్రి రామకృష్ణ(నరేష్)కు ఓ మెకానిక్ గ్యారేజీ కమ్ డ్రైవింగ్ స్కూల్ ఉంటుంది. చదువు మీద శ్రద్ధలేకపోవడంతో రాకీ కూడా తండ్రి నడిపే షెడ్ పని చేయాల్సి వస్తుంది. తను నడిపే డ్రైవింగ్ స్కూల్‌కి రాకీ స్నేహితుడు శేఖర్ చెల్లి ప్రియా (మీనాక్షి చౌదరి) మాయ (శ్రద్ధా శ్రీనాథ్) డ్రైవింగ్ నేర్చుకోవడానికి వస్తారు. రాకీ షెడ్డు ఉన్న స్థలంపై రంకి రెడ్డి (సునీల్) కన్ను పడుతుంది. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఆ స్థలం కాజేయాలనుకొంటాడు. దాన్ని అడ్డుకోవాలంటే రాకీకి రూ.50 లక్షలు కావాలి. మరి ఆ రూ.50 లక్షలు ఎలా సంపాదించాడు? రాకీ స్నేహితుడు శేఖర్ ఎందుకు చనిపోయాడు? ఇన్సూరెన్స్ పేరుతో జరిగిన స్కామ్‌లో మాయ (శ్రద్ధా శ్రీనాథ్) పాత్ర ఏంటి? అన్నది తెరపైనే చూడాలి. ఇక ఆత్మహత్యతో సినిమా ప్రారంభమవుతుంది. చనిపోయింది ఎవరు.. ఏంటి అనేది చెప్పకుండా కాసేపు అంతా సీరియస్‌గా నడుస్తోంది. ఆ తదుపరి హీరో రాకీ కథలోకి ఫన్నీగా తీసుకెళ్లాడు దర్శకుడు. మొదటిభాగం అంతా రాకీ కాలేజ్, ప్రియాతో ప్రేమ, తండ్రితో తిట్లు.. గ్యారేజ్ గొడవ, దానిని కాపాడుకోవడానికి పడే పాట్లతో ఫస్టాఫ్ ముగుస్తుంది. అంతకు మించి ప్రథమార్ధంలో ఆసక్తికర అంశాలు లేదు. హీరోయిన్ మీనాక్షి చౌదరిని పిసినారిగా చూపించడం కాస్త ఫన్ క్రియేట్ చేసింది. దొంగ బ్యాగ్ కొట్టేసే సీన్ నవ్వులు పూయిస్తుంది. సెకండాఫ్ ప్రారంభంలో అసలు కథ మొదల వుతుంది. ఫస్టాఫ్ అంతా ఫన్ రైడ్‌తో లవ్‌స్టోరీలాగా నడిచిన కథ ఒక్కసారి టర్న్ అవుతుంది. లవ్ జానర్ అనుకున్న కథ క్రైమ్ జానర్‌లో సాగే థ్రిల్లర్‌గా మారిపోతుంది. మొదటి ట్విస్ట్‌తో కథ ఏంటి అనేది అర్థమవుతుంది. సెకండ్ ట్విస్ట్ ప్రేక్షకుడి ఊహకు అందనిదే. ఆ విషయంలో పాత్రల్ని ట్విస్ట్‌లకు అనువుగా వాడుకోవడం బాగుంది. ఫస్టాఫ్ సాగదీతగా సాగడంతో ద్వితీయార్థమే సినిమాకు బలంగా నిలిచింది. మధ్య తరగతి ఆశ, అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు చేసే మోసాలను ఇందులో చూపించారు. ఇన్సూరెన్స్ పేరుతో జరుగుతున్న సైబర్ క్రైం, ఆ మోసగాళ్ల ప్లాన్స్ ఎలా ఉంటాయనేది.. దానిలో ఎత్తులు, పైఎత్తులను బాగా డీల్ చేశారు. కొన్ని సన్నివేశాల్లో ఇలా కూడా జరుగుతుందా అనిపిస్తుంది. అయితే అక్కడక్కడ సహజత్వం లోపించింది.

నటీనటుల పనితీరుకొస్తే.. విశ్వక్ ఎనర్జీ ఎనర్జీని దర్శకుడు బాగా వాడుకున్నాడు. సినిమా మొత్తం అతని చుట్టూ తిరుగుతుంది. తనదైన మాస్ స్టైల్‌ని చూపించాడు. మాస్ డైలాగులు తనదైన స్టైల్‌లో చెప్పి మెప్పించాడు. మీనాక్షి చౌదరి పద్ధతి గల పాత్రలో మెప్పించింది. ఆ పాత్రలతో పాటు శ్రద్ధా శ్రీనాథ్ చేసిన పాత్ర కూడా సినిమాకు కీలకం. గ్లామర్‌కు పరిమితం కాకుండా ఇద్దరి పాత్రలకు పాధాన్యం కల్పించారు.

నరేష్ తన పాత్ర మేరకు నటించారు. వైవా హర్ష కొన్ని చోట్ల నవ్వించాడు. హర్షవర్ధన్ పాత్ర ఫర్వాలేదు. సునీల్‌ని మొదట్లో పెద్ద డాన్‌లా చూపించి పిల్లిని చేసేశారు. ఇక దర్శకుడు రవితేజకు ఇది తొలి సినిమా.


రాసుకున్న కథ, తను చెప్పాలనుకున్నది కరెక్ట్‌గానే ఉన్నా.. అక్కడక్కడా తడబాటు కనిపించింది. తను పూర్తి సెకెండాఫ్ ట్విస్ట్‌ల మీదే ఆధారపడినట్లు అనిపించింది. ఫస్టాఫ్‌కు ఇంకాస్త వర్క్‌వుట్ చేసి ఎమోషన్స్ జోడించి ఉంటే బావుండేది. సెకండాఫ్‌ని డీల్ చేసిన పద్ధతి బాగుంది. పూర్తిగా ట్విస్టుల్ని నమ్ముకొన్న కథ కావడంతో ఆ ట్విస్ట్‌ల కోసం ఫస్టాఫ్ ఓపికగా చూడాలి.

# రష్మికతో ప్రేమలో విజయ్

## అసలు విషయం చెప్పకనే చెప్పేసిన రౌడీబాయ్

రౌడీ బాయ్ 'విజయ్ దేవరకొండ' ఎట్టకేలకు రష్మికతో తన బంధాన్ని బయట పెట్టాడు. ఇటీవల రిలీజైన 'సాహిబా' సాంగ్ ప్రమోషన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ కంపోజర్ జస్లీన్ రాయల్ తో పాటు హీరోయిన్ రాధికా మదన్ పాల్గొని విజయ్ లవ్ లైఫ్ సీక్రెట్స్ ని బయటపెట్టారు. దీంతో ఎట్టకేలకు రష్మిక, విజయ్ సంబంధం ఏంటో తెలిసిపోయింది అంటున్నారు ఫ్యాన్స్. ఇంతకీ విజయ్ ఏమన్నారంటే..
ఃహాలీవుడ్ సెన్సేషనల్ మ్యూజిక్ కంపోజర్ జస్లీన్ రాయల్ 'హీరీయే హీరీయే' సాంగ్ సక్సెస్ తర్వాత విజయ్ దేవరకొండ, రాధికా మదన్ కాంబినేషన్ లో 'సాహిబా' సాంగ్ రూపొందించిన విషయం తెలిసిందే. ఈ సాంగ్ మంచి వ్యూస్ సంపాదించుకొని యూట్యూబ్ లో దూసుకుపోతున్న నేపథ్యంలో టీమ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే టీమ్ విజయ్ ని లవ్ రిలేషన్షిప్ గురించి అడిగారు. విజయ్ ఆ ప్రశ్నలకి ఆసక్తికరమైన సమాధానాలు చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'నేను నా కో స్టార్ ఒకరితో డేటింగ్ లో ఉన్నాను. నా వయసు 35, నేను ఒంటరిగా ఉంటానని మీరు ఎలా భావించారు. రొమాంటిక్ రిలేషన్షిప్ లోకి వెళ్లేముందే నేను ఆ వ్యక్తులతో క్లోజ్ గా ఫ్రెండ్షిప్ చేస్తాను. నేను ప్రత్యేకించి డేట్‌లకు వెళ్ళాను, ఎవరితోనైతే చాలా కాలం నుండి ఫ్రెండ్షిప్ ఉంటాదో వాళ్ళతోనే బయటకెళ్తాను. నాకు షరతులు లేని ప్రేమ కావాలి. నాకు ప్రేమించడం తెలుసు, ప్రేమను తీసుకోవడం తెలుసు' అన్నారు. అయితే ఇప్పటికే రశ్మికకి, విజయ్‌కి మధ్యలో మంచి స్నేహం ఉంది. దీపావళి కూడా కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. దీంతో విజయ్, రష్మికతో రిలేషన్షిప్ లో ఉన్నట్లు ఫిక్స్ చేసేస్తున్నారు నెటిజన్లు.





# గేమ్ చేంజర్ నుంచి మెలోడి సాంగ్

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా సినిమా 'గేమ్ ఛేంజర్' . కియారా అద్వానీ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 10న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇటీవల రిలీజైన టీజర్ సూపర్ రెస్పాన్స్ సాధించగా, విడుదలైన రెండు పాటలు చాట్ బస్టర్ లుగా నిలిచాయి. ఈ తరుణంలోనే మరో మెస్మరైజింగ్ సర్ప్రైజ్ ఇచ్చేందుకు మూవీ టీమ్ రెడీ అవుతుంది. అందరు భావిస్తునట్లే మూవీ టీమ్ సినిమా నుండి థర్డ్ సింగిల్ ని రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతోంది. దీనిపై మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఆసక్తికర ట్వీట్ షేర్ చేశారు. ఈ సాంగ్ ని నవంబర్ 22న అనౌన్స్ చేయనుండగా, ప్రోమోని 25న, సాంగ్ ని 27న రిలీజ్ చేయనున్నారట. ఇక ఇదొక మెలోడీ సాంగ్ అని తమన్ కన్ఫామ్ చేశారు. రామ్ చరణ్ మూవీ నుండి ఒక మెలోడీ వచ్చి చాలా రోజులైంది. దీంతో శంకర్ డైరెక్షన్, తమన్ మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ ఈ కాంబినేషన్‌లో మెలోడీ అంటే మెగా ఫ్యాన్స్ చెవులు కోసుకుంటున్నారు. ఇక లిరిసిస్ట్ రామజోగయ్య శాస్త్రి ట్వీట్ చేస్తూ.. 'విని చాలా రోజులైంది. కానీ ఇంకా నా మనసులో మారు మ్రోగుతూనే ఉంది. విన్న వెంటనే నచ్చేసే మోలోడీ' అంటూ పోస్ట్ చేశారు. అలాగే తమన్ నుండి రాబోతున్న నెక్ట్స్ లెవల్ సాంగ్ గా చెప్పుకొచ్చారు. దీంతో చరణ్ అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.

# రెహమాన్‌కి మరో అత్యున్నత పురస్కారం

ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌కి మరో అంతర్జాతీయ స్థాయి అత్యున్నత పురస్కారం లభించింది. హాలీవుడ్ మ్యూజిక్ ఇన్ మీడియా అవార్డ్స్‌లో ఏఆర్ రెహమాన్‌కి పురస్కారం లభించింది. 'ది గోట్ లైఫ్' సినిమాకు గాను ఉత్తమ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించినందుకు గాను రెహమాన్‌కి ఈ అత్యున్నత పురస్కారం దక్కింది. లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఈ అవార్డు వేడుకలో రెహమాన్ పాల్గొనలేక పోయారు. ఆయన తరపున ది గోట్ లైఫ్ సినిమా దర్శకుడు బ్లెస్సీ ఆ అవార్డును అందుకున్నారు. విదేశీ భాషా చిత్రం విభాగంలో ఉత్తమ నేపథ్య సంగీతం అవార్డును



సొంతం చేసుకున్న ఏఆర్ రెహమాన్‌కి అంతర్జాతీయ స్థాయిలో అభినందనలు దక్కుతున్నాయి.
పృథ్వీరాజ్ సుకుమారన్, అమలా పాల్ ఇంకా ప్రముఖ నటీనటులు నటించిన ఈ సినిమాకి బ్లెస్సీ దర్శకత్వం వహించగా తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ వారు విడుదల చేయడం జరిగింది. ఈ సినిమా కోసం పృథ్వీరాజ్ సుకుమారన్ పదుల కొద్ది కేజీల బరువు తగ్గడంతో పాటు, ఏడారిలోని సన్నివేశాలు అద్భుతంగా చిత్రీకరించారు. చాలా నేచురల్‌గా ఉన్న సన్నివేశాలకు సంగీత దర్శకుడు రెహమాన్ ఇచ్చిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సినిమా విడుదల సమయంలోనే రెహమాన్ నేపథ్య సంగీతంకు విమర్శకుల ప్రశంసలు దక్కిన విషయం తెల్సిందే. ది గోట్ లైఫ్ సినిమా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కి అవార్డు రావడం పట్ల రెహమాన్ స్పందిస్తూ సినిమాను చాలా నేచురల్‌గా రూపొందించిన దర్శకుడు బ్లెస్సీకి అభినందనలు అన్నారు. అంతే కాకుండా ఈ అవార్డును ఇచ్చిన జ్యూరీ మెంబర్స్‌కి రెహమాన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం రెహమాన్ పలు బాలీవుడ్ సినిమాలతో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా కోసం సంగీతాన్ని అందిస్తున్నారు. త్వరలో తెలుగు లో మరిన్ని సినిమాలతో ఆయన ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.



# పుష్ప-2 విడుదలతో పూనకం

విశాఖలో భారీ కటౌట్ ఏర్పాటులో అభిమానులు టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తోన్న పాన్ ఇండియా సినిమా పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈయేడాది డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్‌తో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో అరుదైన రికార్డును ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ విషయమేంటంటే.. బన్నీ అభిమానులు వైజాగ్‌లోని సంగం శరత్ థియేటర్‌లో అల్లు అర్జున్ భారీ కటౌట్‌ను రెడీ చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం పెద్ద ఎత్తున కటౌట్‌ను నిర్మిస్తున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతిపెద్దది కావడం విశేషం. భారీ కటౌట్‌తో సరికొత్త రికార్డును ఖాతాలో వేసుకుంటుండగా.. ఆ కటౌట్‌ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా సందడి చేయనుంది. ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# విభిన్నంగా సత్యదేవ్ జీబ్రా మూవీ

టాలెంటెడ్ యాక్టర్ సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ 'జీబ్రా' ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో హీరోయిన్స్ గా నటించారు. తాజాగా ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జీబ్రా..అనేది బ్లాక్ అండ్ వైట్ కి మెటాఫర్. బ్లాక్ మనీ, వైట్ మనీ చుట్టూ జరిగే కథ ఇది. అలాగే చివరివరకూ ఎవరు మంచి ఎవరు చెడు అనేది తెలీదు. ప్రతి ఒక్కరిలో గ్రే వుంటుంది. అందుకే టైటిల్ ఫాంట్ కి గ్రే పెట్టి, సినిమాకి జీబ్రా అనే టైటిల్ పెట్టారు. తెలుగు సినిమా ప్రేక్షకుల కోరిక నెరవేరినట్లు తెలుస్తోంది. ఎంతో టాలెంట్ ఉన్న యాక్టర్ సత్యదేవ్ కి రావాల్సినంత సక్సెస్ రాలేదు అనేది వాస్తవం. 'జీబ్రా' మూవీతో ఆయన ఆ సక్సెస్ ని అందుకున్నట్లు తెలుస్తోంది. ఓవరాల్ ట్విట్టర్ వేదికగా సినిమాకి పాజిటివ్ రివ్యూస్ కనిపిస్తున్నాయి. మంచి కంటెంట్ తో దర్శకుడు ఎంగేజింగ్ గా కథని చూపించడంలో సక్సెస్ అయినట్లు తెలుస్తోంది. ఇక యాక్టింగ్ లో ఎప్పటిలాగానే సత్యదేవ్ తో పాటు ధనుంజయ అదరగొట్టారు అంటున్నారు.



క కథని ఈశ్వర్ కార్తీక్ చాలా బ్రిలియంట్ గా రాశారంటూ పొగడ్తలతో ముంచేస్తునారు. కామెడీ, సస్పెన్స్, థ్రిల్లర్, యాక్షన్ అన్ని విభాగాల్లోనూ సినిమాకి పాజిటివ్ మార్కులు వేస్తున్నారు. ఇక ధనంజయ క్యారెక్టరైజేషన్ అద్భుతంగా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. ఇక మరికొందరు సినిమా ఫస్ట్ హాఫ్ ఓకే, సెకండాఫ్ బ్లాక్‌బస్టర్ అంటూ రివ్యూలు ఇస్తున్నారు.

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733